కూల్చివేతలపై 'సోషల్ వార్'

- నిర్వాసితులకు అండగా నెటిజన్లు
- సర్కారును ప్రశ్నిస్తున్న యువత
- పేదోళ్లపై బుల్డోజర్లు.. పెద్దలకు నోటీసులా అని మండిపాటు
- గళం విప్పుతున్న సోషల్ మీడియా వారియర్స్

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): 'చెరువును పూడ్చి కట్టిన రెస్టారెంట్లు, పబ్‌లు, బిల్డింగ్‌లు' కనిపిస్తలేవా?..ఇవన్నీ సక్రమ కట్టడాలా? పేద ప్రజల ఇండ్లే అక్రమ కట్టడాలా?.. అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడో నెటిజన్. 'కూల్చడం నిమిషాలే.. కానీ కట్టడానికి సంవత్సరాలు, పడగొట్టడం కాదు.. నిలబెట్టడం ముఖ్యం'.. అంటూ మరో యువకుడు సర్కారుకు చురకలంటిస్తున్నాడు. ఇలా సోషల్ మీడియా వేదికగా ప్రజాగళం బయటికొస్తున్నది. హైడ్రా పేరిట ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై సామాజిక మాధ్యమాల్లో సర్వత్రా ఆగ్రహావేశాలు పెల్లుబికుతున్నాయి. పెద్దోళ్లకు నోటీసులు ఇస్తూ.. పేదోళ్ల ఇండ్లను ఆగమేఘాల మీద కూల్చివేస్తుండడంపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాలో హైదరాబాద్, మూసీ నిర్వాసితుల కన్నీళ్లు, బాధితుల ఆర్తనాదాలు, ఆగ్రహావేశాలే వైరల్ అవుతున్నాయి.

సర్కారుపై ప్రశ్నల వర్షం..

పదేండ్ల కిందట మీ ప్రభుత్వమే పట్టా..పర్మిషన్లూ ఇచ్చింది.. ఇప్పుడు మీరే వచ్చి ఇది అక్రమం అంటున్నారు? ఇదెలా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏకిపారేశాడో నెటిజన్. ఇందిరమ్మ ఇచ్చిన పట్టా ఇదంటూ ఓ బాధితురాలి ఆక్రందనల వీడియోను ట్యాగ్ చేశాడు మరో నెటిజన్. ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్‌కు పేరు ప్రతిష్టలున్నాయి. ఆ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకే ఇదంతా చేస్తున్నారా అంటూ మరో నెటిజన్ ప్రశ్నించాడు. పేదల పాలిట యమపాశంలా మారిందీ సర్కారు 'ఎటు పోతున్నదీ రాష్ట్రం.. ఇందుకోసమేనా ఉద్యమాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నది' అంటూ ఓ సోషల్ వారియర్ చేసిన పోస్ట్ సర్వత్రా ఆలోచింపజేస్తున్నది. పేదల విషయంలో బుల్డోజర్లతో దూసుకువస్తూ... దుర్గం చెరువు ఆక్రమణలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నిస్తున్నారు. అన్ని అనుమతులతో నిర్మించుకున్న భవనాలను పేక మేడల్లా కూల్చివేస్తున్న సర్కార్.. పెద్దల విషయంలో అంతే వేగంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు. 'నీ అన్నకు 30రోజుల టైం.. పేదలకు మూడు నిమిషాలు కూడాటైం లేదా?' ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాంటి రాక్షస పాలనను చూడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మూసీ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బేగంపేటలోని ప్రజాభవన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నిర్వాసితుల గొంతుకగా సోషల్ మీడియా..

మూసీ, హైడ్రా నిర్వాసితులకు అండగా సోషల్ మీడియా వారియర్లు నిలుస్తున్నారు. అర్థవంతమైన చర్చలు, సమర్థవంతమైన వివరణలతో నెటిజన్లు కాంగ్రెస్ సర్కారును ఆటాడుకుంటున్నారు. హైడ్రా, మూసీ బాధితుల వీడియోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. బయటి ప్రపంచానికి తెలిసేలా చేయడంలో నెటిజన్లు కృతకృత్యులయ్యారు. నిర్వాసితులకు అండగా నిలుస్తూ మద్దతు కూడగడుతున్నారు.

భయానక నగరమైంది..

రెండేండ్ల కిందట ఆంధ్రా నుంచి ఓ వ్యక్తి కుటుంబంతో సహా హైదరాబాద్ వచ్చి ఉద్యోగం చేస్తూ ఇక్కడే సెటిలైపోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకు కారణం.. ఇక్కడ జరిగిన అభివృద్ధి.. హైదరాబాద్‌కు ఉన్న ఇమేజ్.. సర్కారు చర్యలే. కానీ, అదే వ్యక్తి ప్రస్తుతం ఇక్కడ ఉండాలంటేనే భయమేస్తుందంటున్నాడు. ఏ ల్యాండ్ కొనాలనుకోవడం లేదంటూ కాంగ్రెస్ సర్కారు పాలనపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా సోషల్ మీడియా వేదికగా గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తేడాను జనం వివరిస్తున్నారు.

హైడ్రాతో కాంగ్రెస్‌కు తలనొప్పి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): హైడ్రా కూల్చివేతల పేరిట కాంగ్రెస్ సర్కారు తల గోక్కుంటున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, సర్పంచుల పెండింగ్ బిల్లులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ కొంపముంచనున్నాయని చెప్పారు. హైదరాబాద్‌బండ్లగూడలో మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణ పేరిట కాంగ్రెస్ సర్కార్ నిరుపేద హిందువుల ఇండ్లను కూల్చేందుకు కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. మలక్‌పేట రేస్‌కోర్సు నుంచి మూసారంబాగ్ వరకు అసదుద్దీన్ ఒవైసీ అనుచరులు కబ్జాలు చేశారని, దమ్ముంటే వాటిని టచ్ చేయాలని సవాల్ విసిరారు. పేదల ఇండ్లను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని, హైడ్రా, మూసీ బాధితుల ఆర్తనాదాలు ఈ ప్రభుత్వానికి వినపడటం లేదా? అని ప్రశ్నించారు. జియాగూడలో దళితులు, చాదర్‌ఘాట్‌లో హిందువుల ఇండ్లను నేలమట్టం చేసిన ప్రభుత్వం, ఒవైసీ అనుచరులు అక్రమంగా కట్టుకున్న ఇండ్లను మాత్రం వదిలేస్తున్నదని ఆరోపించారు.

సీఎంను తిట్టిన వారిపై కేసు

ఎదులాపురం, సెప్టెంబర్ 28: తమ ఇండ్లను కూల్చేస్తారేమోనన్న ఆందోళనలో పలువురు సీఎం రేవంత్‌ని దుర్భాషలాడినందుకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. ఖానాపూర్ చెరువు సమీప గుడిసెల్లో నివాసముంటున్న వారి ఇండ్ల కొలతలు తీసుకుంటున్న అధికారులను శుక్రవారం కాలనీవాసులు అడ్డుకున్నారు. తాము ఎన్నో ఏండ్లుగా గుడిసెలు వేసుకుని, ఇండ్లు కట్టుకుని జీవిస్తున్నామని పేర్కొన్నారు. హైడ్రా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం తాము కట్టుకున్న ఇండ్లను కూల్చేస్తుందన్న భయంతో ఆందోళనకు గురయ్యారు. దీంతో భావోద్వేగానికి గురైన కాలనీవాసులు కొందరు సీఎం రేవంత్‌రెడ్డిని దుర్భాషలాడారు. ఈ మేరకు గంగన్నతోపాటు మరికొందరిపై కేసులు నమోదు చేసినట్టు ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్సై ఇసాక్ తెలిపారు.

సూర్యాపేటలో సద్దుల చెరువు సమీప కాలనీవాసులకు ధైర్యం చెబుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

హైడ్రా పేరుతో సర్కారు విధ్వంసం

ప్రభుత్వ తీరుతో ప్రజలకు నిద్రలేని రాత్రులు: ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు సమీపంలోగల 30, 42, 43వ వార్డుల్లో శనివారం ఆయన పర్యటించారు. గత నాలుగు రోజులుగా కూల్చివేతల కలకలంతో నిద్ర లేని రాత్రులు గడుపుతున్న కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోయి లేని ప్రభుత్వం, బాధ్యతలేని ముఖ్యమంత్రి, అర్థంపర్థం లేని మంత్రుల పనులతో లక్షలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వమే కూల్చివేతలకు పాల్పడటం ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. చెరువులు, కుంటలను రక్షించాలని, నీళ్లను సంరక్షించాలని అయితే అదే సమయంలో ప్రభుత్వానికి ప్రజలపై బాధ్యత కూడా ఉండాలని సూచించారు. ఈ 70 ఏండ్ల కాలంలో ఎక్కడా చెరువులు, నీటి కుంటలు, నాలాలకు బఫర్‌జోన్లు నిర్ణయించి బోర్డులు పెట్టలేదని అన్నారు. సూర్యాపేట సద్దుల చెరువు కింద ప్రాంతం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎఫ్‌టీఎల్ కాదని, తొందరపాటు నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వమే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్‌ను కలిసి చెప్పనున్నట్టు తెలిపారు.

పంచాయతీ ఎన్నికల తుది ఓటరు జాబితా

ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను విడుదల చేసింది. దీని ఆధారంగానే రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈ జాబితాను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచారు. దీని ఆధారంగా బీసీ కులగణన చేపట్టనున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే బీసీ కమిషన్ కసరత్తు చేసినట్టు తెలిసింది. మూడు నెలల్లోగా బీసీ కులగణన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టుకు నివేదించిన నేపథ్యంలో దీనిపై కార్యాచరణ ప్రకటించనున్నట్టు సమాచారం.

కాల్మొక్తం సారూ.. మా ఇండ్లు కూల్చొద్దు

- చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కాళ్లు మొక్కిన దళిత మహిళలు
- కాళ్ల మీద పడాలని ప్రోత్సహించిన అగ్రవర్ణ నాయకుడు
- రేవంత్ అన్నకే నోటీసులిచ్చారని చీదరించుకున్న వివేక్

భీమారం, సెప్టెంబర్ 28 : 'డెబ్బై ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నం. ఇప్పుడొచ్చి చెరువులో మా ఇండ్లున్నయంటున్నరు. గవ్విటిని కూల్చుతమని నోటీసులిచ్చిన్రు. బాంచన్ కాల్మొక్తం. మాకు న్యాయం చేయుండ్రి' అంటూ మంచిర్యాల జిల్లా భీమారం మండలం సుంకరిపల్లి గ్రామస్థులు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కాళ్లపై పడ్డారు. శనివారం భీమారంలోని రైతు వేదిక వద్ద వివేక్ అధికారులతో కలిసి సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్‌తోపాటు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. భీమారానికి చెందిన 40 మంది చిరువ్యాపారులు కూడా అక్కడికి చేరుకొని తమ గోడువెల్లబోసుకున్నారు. చెరువు శిఖంలో కట్టడాలున్నాయని తమకు నోటీసులిచ్చారని.. న్యాయం చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఇంతలోనే అక్కడున్న కాంగ్రెస్ నాయకులు కలుగజేసుకొని పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో.. ఎమ్మెల్యే అసహనం వ్యక్తంచేశారు. ఇలా మిస్‌గైడ్ చేస్తే కలెక్టర్‌కు తానేమి చెప్పాలని అన్నారు. ఇంతలోనే బాధితులు మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఎమ్మెల్యే స్పందిస్తూ స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి వాళ్ల అన్నకే నోటీసులు ఇచ్చారంటూ చీదరించుకున్నారు. ఈ క్రమంలో ఓ అగ్రవర్ణ కాంగ్రెస్ నాయకుడు.. సుంకరపల్లి దళిత మహిళలను వివేక్ కాళ్లు మొక్కాలని ప్రోత్సహించాడు. బాధితులకు న్యాయం చేయాలని పోడెటి రవితో పాటు మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్ వర్గం ప్రయత్నం చేస్తుండగా, కాంగ్రెస్ జిల్లా నాయకుడు చేకూర్తి సత్యనారాయణరెడ్డి వర్గం మాత్రం చెరువును కబ్జాల నుంచి కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం గమనార్హం.

మంచిర్యాల జిల్లా భీమారంలో ఎమ్మెల్యే వివేక్ కాళ్లు మొక్కుతున్న దళిత మహిళలు

పేదలను రోడ్డున పడేస్తరా?

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): హైడ్రా కూల్చివేతలతో నిరుపేదలను రోడ్డున పడేస్తరా? అని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పేదలకు భరోసా, భద్రత కల్పించాక వారి ఆమోదంతోనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అతిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న వేలాది మందిని నిరాశ్రయులను చేయడం ప్రభుత్వ విధానంగా ఉండొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మానవీయ కోణం లోపించిందని, ప్రతీ అంశాన్ని రాజకీయ కోణంలోనే చూస్తున్నదని ధ్వజమెత్తారు. ఎఫ్టీఎల్, బఫర్‌జోన్, నాలా పరిధులను నిర్ధారించి, ఆయా ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలను గుర్తిం చి వారికి తగిన ప్రత్యామ్నాయాలను చూపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వస్తే ప్రళయం తప్పదని స్పష్టంచేశారు. ఎప్పుడు ఏం చేయాలి? ఎలా స్పందించాలో కేసీఆర్‌కు సంపూర్ణంగా తెలుసునని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తం అవుతున్నదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని, విభజన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని విమర్శించారు.

మంత్రి పేషీని పెట్రోల్ పోసి తగులబెడతా

- నాలుగు నెలలైనా జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాడా?
- జూపల్లి కృష్ణారావుపై ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఫైర్

కంతేశ్వర్, సెప్టెంబర్ 28: నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ఫైర్ అయ్యారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అర్వింద్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన దిశా సమావేశంలో రాకేశ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 4నెలల నుంచి ఇన్‌చార్జి మంత్రి జిల్లాకు రాకపోతే అభివృ ద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మంత్రి జిల్లాను పట్టించుకోకపోవడం తో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఆయన ఇలాగే వ్యవహరిస్తే సచివాలయంలోని మంత్రి పేషీని పెట్రోల్ పోసి తగులబెడతానని సంచలన వ్యా ఖ్యలు చేశారు. దిశ కమిటీ చైర్మన్ ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. బోధన్ ఎమ్మె ల్యే సుదర్శన్‌రెడ్డిపై సెటైర్లు వేశారు. జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సుదర్శన్‌రెడ్డి మంత్రి పదవి రాలేదని అలిగి కూర్చున్నాడని విమర్శించారు. 'రేవంత్ రెడ్డి.. సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చేయండి. ఆయన పని ఆయన చేసుకుంటాడు. లేకుంటే అలిగి కూర్చుంటాడు' అని వ్యాఖ్యానించారు.

ఐసీఏక్యూ అధ్యక్షుడిగా ఆశిష్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా క్వీన్స్‌లాండ్(ఐసీఏక్యూ) అధ్యక్షుడిగా ఆశిష్‌రెడ్డి కట్టా ఎన్నికయ్యారు. 20 వేల మందికిపైగా భారతీయ సంతతి సభ్యులు గల సంస్థ కార్యవర్గ ఎన్నికలను శనివారం నిర్వహించారు. కోశాధికారిగా శ్రీకర్ ఆండెం, కార్యనిర్వాహక సభ్యుడిగా విరంచిరెడ్డి ఎన్నికయ్యారు. కాగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆశిష్‌రెడ్డి ఆస్ట్రేలియాలో అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ ఐ కాలేజ్ లిమిటెడ్‌కు ఎండీగా, సీఈవోగా పనిచేశారు.

పేదలకూ సమాన న్యాయం అందాలి

- యువ న్యాయవాదులు నడుం బిగించాలి
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): దేశంలో ధనవంతుడికి లభించినట్టుగా పేదవారికి న్యాయం లభించడం లేదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన వ్యక్తంచేశారు. ధనవంతులతో సమానంగా పేదలకు కూడా న్యాయం అందేలా మార్పులు రావాలని ఆకాంక్షించారు. ఇందుకు న్యాయ పట్టాలు అందుకున్న యువత కృషి చే యాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవ సభ శనివారం వర్చు టీ ఆవరణలో వైభవంగా జరిగింది. హాజరైన రాష్ట్రపతి ముర్ము ప్రసంగిస్తూ.. న్యాయ పట్టాలతో బయటకు వస్తున్న యువత తమ దృష్టిని అట్టడుగు వర్గాలపైన, సామాజిక న్యాయంపైన కేంద్రీకరించాలని నొక్కి చెప్పారు.

జాతీయస్థాయిలో మహిళా నెట్‌వర్క్

మహిళలపై అఘాయిత్యాల నివారణ కు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, మహిళా న్యాయవిద్యార్థినుల తో కూడిన జాతీయస్థాయి నెట్‌వర్క్ ఏర్పాటుచేయాలని నల్సార్‌కు రాష్ట్రపతి ముర్ము సూచించారు. పలు రంగాల్లో ముందంజలో ఉన్న నల్సార్, తన పూర్వ విద్యార్థులతో సహా ఇతర వర్గాల మద్దతును కూడగట్టి నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ స్నాతకోత్సవంలో అసాధారణ ప్రతిభతో బంగారు పతకాలు పొందిన విద్యార్థులను రాష్ట్రపతి అభినందించారు. నల్సార్ చాన్స్‌ల ర్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే స్నాతకోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వైస్ చాన్స్‌లర్ కృష్ణదేవరావు స్వాగతం పలికారు. కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సిం హ, సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

'ములుగు' బిల్లును ఆమోదించండి

ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చే బిల్లుకు ఆమోదం తెలపాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వినతిపత్రం అందజేశారు. రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదిముర్ముతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, సీఎస్ శాంతికుమారి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

నల్సార్ వర్సిటీ 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుప్రీంకోర్టు జస్టిస్ పీఎస్ నర్సింహ, సీఎం రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యేల పనితీరు సరిగ్గా లేదు

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరుపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. వీరి వ్యవహారశైలిపై కార్యకర్తలు ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన పలు అంశాలను పంచుకున్నారు. పలువురు ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని తెలిపారు. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేసినట్టుగా చెప్పినట్టు తెలిసింది. ఇక పీసీసీ కార్యవర్గంలో త్వరలోనే సమూలు మార్పులు చేయబోతున్నట్టు స్పష్టంచేశారు. కష్టపడిన వారికి మాత్రమే కార్యవర్గంలో స్థానం కల్పిస్తామని చెప్పారు.

మహిళల పేరుతో డిజిటల్ కార్డులు

- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు
- అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ
- వచ్చే నెల 3 నుంచి పైలెట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం అందించబోయే కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇతర కుటుంబసభ్యుల పేర్లు, వారి వివరాలు.. కార్డు వెనుక ఉంచాలని పేర్కొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై (ఎఫ్‌డీసీ) శనివారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. 25 నుంచి 27వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మా ట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్‌ఆరోగ్యశ్రీ, వ్యవసాయ, ఐటీ, ఇతర సంక్షే మ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం అవసరంలేదన్నారు.

ప్రతి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు

ఎఫ్‌డీసీ సమాచారణ సేకరణ, ఏయే అంశాలు పొందుపరుచాలి వంటి వివరాలతో కూడిన నివేదికను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనరసింహతో కూడిన మంత్రివర్గ ఉపసంఘానికి అందజేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సూచించారు. కుటుంబాల నిర్ధారణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబర్ 3 నుంచి ఇంటింటికీ తిరిగి పరిశీలించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ఆదేశించారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి : 32 Yrs, 5'11", MS, B.Tech, SWE, USA, 140 K P/A, వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★బ్రాహ్మిన్: 25 Yrs, 5'9' M.Tech, (NIT), Sr. SWE, Hyderabad, 40L P/A వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★ కాపు : 28 Yrs, 5'10' B.Tech, SWE, Hyderabad 18L P/A వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★ మున్నూరు కాపు : 29 Yrs, 6" B.Tech, Sr. SWE, Hyderabad, 22L/P/A వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★ ముదిరాజ్ : 29 Yrs, 5'10' MS, USA, SWE, 90L P/A, వరుడికి తగిన వధువు కావలెను 9010051444
★ పద్మశాలి : 29 Yrs, 5'10' B.Tech, SWE, Hyderabad 12L P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★ లింగాయత్ : 26 Yrs, 5'7' MBBS, MD. Doctor, 1,8000 P/M వరుడికి తగిన డాక్టర్ వధువు కావలెను 9248064777
★SC మాల: 37Yrs, 5'3' B.Pharmacy, Central, Govt. Job, 7 to 8 L. P/A గల వరుడికి తగిన వధువు కావలెను 7207930999
★ SC మాదిగ: 32 Yrs, 5'4' BE, M.Tech, SWE, Hyderabad, 18 L P/A, వరుడికి తగిన వధువు కావలెను 9010051444
★ 2వ పెళ్ళి – రెడ్డి : 43Yrs, 5.3", M.Tech SWE, Hyderabad, 25 to 30L P/A వరుడుకి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను
★రెడ్డి : 30 Yrs, 5.3", MS, USA, SWE, 100K P/A వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★బ్రాహ్మిన్: 25 Yrs, 5.3", BDS, డాక్టర్ గల వధువుకి తగిన డాక్టర్ వరుడు కావలెను. 9246960888
★కాపు: 26 Yrs, 5.4", MBBS, PG చేసిన డాక్టర్ వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★మున్నూరు కాపు: 27 Yrs, 5'3", CA చేసిన వధువుకు గల తగిన వరుడు కావలెను. 9030315599
★ముదిరాజ్: 28 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 20.5L P/A, వరుడు కావలెను. 9010051444
★పద్మశాలి: 30 Yrs, 5.2", MBBS, MD, Doctor వధువుకి MD చేసిన డాక్టర్ వరుడు కావలెను. 9246960888
★లింగాయత్: 28 Yrs, 5'5", MBA, Pvt., Job, Hyderabad, 23L P/A గల వధువుకి తగిన వరుడు